ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వం 20 వేల 800 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో కూడిన ఎనిమిది రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్ లను ఆమోదించింది.
2. అంతర్జాతీయ వాణిజ్యంలో మహిళా పారిశ్రామికవేత్తలకు అవకాశాలను విస్తరించడానికి కలిసి పనిచేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు.
3. దేశాభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు, సాంకేతికత, దోహదపడుతున్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.
4. ఒడిశాలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

---------------------------------

**CABINET- RAILWAY**

కేంద్ర ప్రభుత్వం 20 వేల 800 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడితో కూడిన ఎనిమిది రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టలను ఆమోదించింది. కీలక మార్గాల్లో లైన్ సామర్థ్యాన్ని పెంచడానికి, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రద్దీని తగ్గించడానికి ఈ ప్రాజెక్టు దోహదపడతాయి. మంత్రివర్గ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... 10 వేల 783 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో కూడిన మూడు ప్రాజెక్టులు పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని 14 జిల్లాలను అనుసంధానం చేస్తాయని, దీని ద్వారా రైల్వే నెట్‌వర్క్ కు దాదాపు 656 కిలోమీటర్లు

అదనంగా చేకూరుతుందని తెలిపారు. ఇవి 2029-30 నాటికి పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు.

దాదాపు 10 వేల 21 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే మిగతా ఐదు ప్రాజెక్ట్ లు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని 17 జిల్లాలను సుమారు 540 కిలోమీటర్లను అనుసంధానిస్తాయి.. ఈ ప్రాజెక్టులు సుమారు 52 లక్షల జనాభా కలిగిన రెండు వేల నూట గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తాయి.సుమారు 11 వేల కిలోమీటర్ల పరిధిలోని మొత్తం ఏడు అధిక-సాంద్రత కలిగిన రైల్వే కారిడార్‌లను నాలుగు లైన్లుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**S/B ASHWIN VAISHNAV**

రైల్వే మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్ట్‌లపై కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు ప్రయాణీకుల రాకపోకలను వేగవంతం చేస్తాయని, బలమైన అనుసంధానతను, అదనపు సరుకు రవాణా సామర్థ్యాన్ని చేకూరుస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ లు లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన అన్నారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లలో రైల్వే నెట్‌వర్క్ ను విస్తరించి అనుసంధానతను మెరుగుపరుస్తాయని ప్రధాని తెలిపారు.

**NSD**

**-------------------------------**

**MORN. GOYAL-BRICS WOMEN**

అంతర్జాతీయ వాణిజ్యంలో మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళల నేతృత్వంలోని సంస్థలకు అవకాశాలను విస్తరించడానికి కలిసి పనిచేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన బ్రిక్స్ డబ్ల్యూబీఏ ఉమెన్-లెడ్ డెవలప్‌మెంట్ సదస్సునుద్దేశించి ప్రసంగించిన ఆయన.. వ్యాపార నిబంధనలతో పాటు రుణాలు, మార్కెట్లను సులభంగా పొందే అవకాశం కల్పించాల్సిన అవసరాన్ని ఎంతైన ఉందని అన్నారు. ఆర్థిక, విద్య, నైపుణ్యాలు, మెరుగైన జీవన ప్రమాణాల ద్వారా మహిళలను దేశ వృద్ధికి చోదక శక్తులుగా మార్చడమే లక్ష్యంగా భారత్ కృషి చేస్తోందని

వాణిజ్య మంత్రి చెప్పారు. భారత్ లో దాదాపు 30 కోట్ల మంది మహిళలు బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారని, అలాగే ఎలాంటి క్రెడిట్ హిస్టరీ లేని వారితో సహా స్వయంగా పని ప్రారంభించాలనుకునే మహిళలకు ఎలాంటి పూచీకత్తు లేని రుణాలు అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనను, దేశాభివృద్ధికి వారి క్రియాశీల భాగస్వామ్యాన్ని నిర్ధారించే లక్ష్యంతో లఖ్‌పతి దీదీ కింద తొమ్మిది మిలియన్లకు పైగా స్వయం సహాయక సంఘాలలో సుమారు 10 కోట్ల మంది గ్రామీణ మహిళలు సభ్యులుగా ఉన్నారని గోయల్ తెలిపారు.

**NSD**

**------------------------------**

**SHIVRAJ- SEED ACT CONSULTATION**

నకిలీ, నాణ్యత లేని విత్తనాల వల్ల రైతులు నష్టపోకుండా ప్రభుత్వం నూతన విత్తన చట్టాన్ని ప్రవేశపెట్టడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ రైతు సంఘాల సీనియర్ నేతలతో ఒక ఉన్నతస్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహిస్తారు. సుసంపన్నమైన, ఆత్మనిర్భర్ కింద రైతు కుటుంబాలను సాకారం చేసే ప్రభుత్వ ప్రయత్నాలలో భాగంగా ఈ ప్రతిపాదిత చట్టం రూపొందించబడుతోందని వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. రైతుల క్షేత్రస్థాయి అనుభవాలు, సలహాలు, ఆందోళనలను నేరుగా ఈ ముసాయిదా విత్తన చట్టంలో పొందుపరచడమే ఈ సంప్రదింపుల లక్ష్యమని పేర్కొంది. నకిలీ, కల్తీ లేదా నాణ్యత లేని విత్తనాల విక్రయాలకు పాల్పడే కంపెనీలు, వ్యాపారులపై భారీ జరిమానాలు, కారాగార శిక్షతో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ఈ కొత్త ప్రతిపాదిత విత్తన చట్టం ఉండనుందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

**------------------------------**

**JOSHI BHARAT INNOVATES**

దేశాభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు, సాంకేతికత, వ్యవస్థాపకతకు దోహదపడుతున్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. న్యూఢిల్లీలో భారత్ ఇన్నోవేట్స్ 2026 స్మారక ప్రచురణ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.... ఈ ఏడాది జూన్ 14 నుండి 16 వరకు ఫ్రాన్స్ లోని నీస్ నగరంలో భారత్-ఫ్రాన్స్ ఇన్నోవేషన్ ఇయర్ ఆధ్వర్యంలో జరిగిన మొట్టమొదటి 'భారత్ ఇన్నోవేట్స్' సదస్సుకు సంబంధించిన వివరాలను నమోదు చేసినట్లు చెప్పారు. భారత్ ఇన్నోవేట్స్ యువ ఆవిష్కర్తలను ప్రపంచ స్థాయి అవకాశాలు, పరిశ్రమలు నెట్‌వర్క్ లతో అనుసంధానిస్తుందని పేర్కొన్నారు. యువత ప్రతిభను అవకాశాలు, పరిశ్రమలు, ప్రపంచ నెట్‌వర్క్ లతో అనుసంధానించినప్పుడు ఎలాంటి అద్భుతాలు సాధించవచ్చో 'భారత్ ఇన్నోవేట్స్' నిరూపించిందని ఆయన తెలిపారు.

**NSD**

------------------------------

**RAJNATH-SRI LANKAN MINISTRY**

సముద్ర సమిష్టి భద్రత, సమృద్ధికి సురక్షితమైన సముద్ర మార్గాలు, నావిగేషన్ స్వేచ్ఛ, అంతర్జాతీయ చట్టాల పట్ల గౌరవం అంతరాయం లేని సముద్ర వాణిజ్యం అత్యంత కీలకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. శ్రీలంకలోని కొలంబోలో ఉన్న ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖను సందర్శించిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సముద్ర సహకారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, దశాబ్దాలుగా కొనసాగుతున్న భారత్-శ్రీలంక రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని రాజ్ నాథ్ సింగ్ చెప్పారు.

**S/B - RAJNATH SINGH**

**NSD**

------------------------------

**IMD- EVE**

ఒడిశాలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు మూడు రోజుల్లో అస్సాం, మేఘాలయ,

నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, మాహే, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఆదివారం వరకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అండమాన్ నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

**------------------------------**

**TRIPTI** **MP-I** **10.09.2026**

**CABINET- RAILWAY**

The government has cleared eight railway multitracking projects involving an investment of over 20 thousand 800 crore rupees. The projects are aimed at increasing line capacity, improving operational efficiency and easing congestion on key routes.

Briefing the media after the Cabinet meeting yesterday, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, three projects, costing over 10 thousand 783 crore rupees, will cover 14 districts across West Bengal, Jharkhand, Odisha, Madhya Pradesh and Chhattisgarh, adding about 656 kilometres to the existing railway network. These include the Kharagpur-Jharsuguda fourth line, Katni-Pendra Road fourth line and Bilaspur-Pendra Road third line. They are planned for completion by 2029-30.

The other five projects, at the cost of nearly 10 thousand 21 crore rupees, will cover 17 districts in Tamil Nadu, Andhra Pradesh, Karnataka and Telangana, adding about 540 kilometres to the network. These include the Arakkonam-Renigunta third and fourth lines, Whitefield-Bangarapet third and fourth lines, and doubling of the Hosur-Omalur line. The projects will enhance connectivity to around two thousand one hundred villages

with a population of about 52 lakh.

Mr Vaishnaw also said the government has decided to quadruple all seven high-density railway corridors, covering around 11 thousand kilometres. These include Delhi-Howrah, Mumbai-Howrah, Delhi-Mumbai, Delhi-Guwahati, Delhi-Chennai, Howrah-Chennai and Mumbai-Chennai. Four-lining of 2,000 kilometres has already been completed.

On the Mumbai-Ahmedabad Bullet Train Project, Mr Vaishnaw said the service will commence next year. He said construction is progressing rapidly and the initial 100-kilometre section from Surat to Vapi will be opened.

Prime Minister Narendra Modi has said the Cabinet decisions on the railway multitracking projects will ensure faster passenger movement, stronger connectivity and additional freight capacity. He said the projects will strengthen rail connectivity in South India and benefit lakhs of people. The Prime Minister also said the multitracking projects will expand the railway network and improve connectivity across Chhattisgarh, Jharkhand, Madhya Pradesh, Odisha and West Bengal. He said the projects will also promote tourism, particularly heritage and wildlife tourism, and help reduce logistics costs.

**<><> CB/ANAND/BHANU/0547**

**TRIPTI MP-I 10.09.2026**

**MORN. GOYAL-BRICS WOMEN**

Union Minister of Commerce and Industry Piyush Goyal has called on BRICS countries to work together to expand opportunities for women entrepreneurs and women-led enterprises in international trade. Addressing the BRICS WBA Women-Led Development Conference in New Delhi yesterday, Mr Goyal stressed the need for easier access to credit and markets, along with predictable business rules.

The Commerce Minister said India is focused on empowering women through financial inclusion, education, skills and improved quality of life, with the aim of making them drivers of the country's growth. He noted that nearly 300 million women in India have bank accounts, while collateral-free loans are provided to women seeking to start their own work, including those without a credit history.

Mr Goyal also said around 100 million rural women are members of over nine million self-help groups under the 'Lakhpati Didis' initiative,

aimed at ensuring women's economic independence and greater contribution to India's growth.

**BYTE- PIYUSH GOYAL**

Mr Goyal also urged governments to encourage women-owned enterprises to participate more actively in international expositions, conferences, seminars, exhibitions and business forums. Calling for greater engagement among BRICS countries, the Minister said, dialogue and diplomacy are the way forward towards a more prosperous future for member countries, partner countries and the world. He also highlighted that India has set a target of growing from a four trillion dollar economy today to a thirty trillion dollar economy by 2047, when the country celebrates 100 years of Independence.

**BYTE- PIYUSH GOYAL (bytes available on Piyush Goyal's twitter a/c)**

**Rishu/0503**

**SANJIO EP-I 09.09.2026**
**JOSHI BHARAT INNOVATES**

Education Minister, Pralhad Joshi today said that Prime Minister Narendra Modi consistently placed innovation, research, technology and entrepreneurship at the centre of India’s development journey. The Minister was speaking at the release of the Bharat Innovates 2026 Commemorative Publication in New Delhi, documenting the maiden edition of Bharat Innovates held in Nice, France, from 14 to 16 June this year under the aegis of the India-France Year of Innovation. Speaking on the occasion, the Minister said that Bharat Innovates connects young innovators with global opportunities, industry and networks.

Mr Joshi said that Bharat Innovates reflected the vision of the Prime Minister Narendra Modi by providing young innovators with opportunities to showcase their capabilities and connect with global stakeholders. He added that Bharat Innovates demonstrated what could be achieved when young talent was connected with opportunities, industry and global networks.

The Publication chronicles the journey of Bharat Innovates from the discovery and selection of promising deep-tech innovators from across the country to their international showcasing in Nice. It also captures the engagements, interactions and outcomes emerging from the initiative. Bharat Innovates is an initiative of the Ministry of Education aimed at

discovering and nurturing high-potential deep-tech innovations emerging from India’s higher education and research ecosystem. It seeks to connect innovators with industry, investors and other ecosystem stakeholders, accelerate technology translation and provide exposure to global markets and supply chains.

**<><>BHANU/2024**

**SANJIO EP-I 09.09.2026**

**RAJNATH-SRI LANKAN MINISTRY**

Defence Minister Rajnath Singh today said that secure sea lanes, freedom of navigation, respect for international law and unhindered maritime trade are pivotal for collective security and prosperity of the Indian Ocean Region. The Minister said this during his visit to the country’s Ministry of Defence in Colombo, Sri Lanka. Mr Singh highlighted the need to further strengthen the longstanding India-Sri Lanka defence and strategic partnership with special emphasis on maritime cooperation. He said that both countries have to devise and implement joint protocols, sharpen the skills and share experiences to deal with emerging threats arising from the rapidly evolving global and regional dynamics. He also called for developing new paradigms for a closer and stronger maritime partnership under vision Mutual and Holistic Advancement for Security and Growth Across Regions (MAHASAGAR).

The Minister highlighted that strong India-Sri Lanka maritime cooperation will be mutually beneficial and vital for collective growth and security. He added that both nations have been working together in the fields of counter-narcotics, anti-piracy and human trafficking. Mr Singh described the commissioning of the Maritime Rescue Coordination Centre, established through the collaboration between the two countries, as an excellent example of their shared commitment towards keeping the waters of the Indian Ocean safe and secure. The Minister also stressed on the need to work together to address fisheries disputes in a mutually beneficial manner keeping in view the relevant laws and geographic jurisdictions. He said that maritime cooperation should extend beyond the security framework to encompass an institutionalised economic partnership in areas including fisheries and aquaculture, marine biotechnology, ocean science,

protection and preservation of the maritime environment, and maritime tourism. Describing India as a true Vishwa Mitra, Mr Singh reiterated India's commitment to playing a constructive and dependable role in its shared neighbourhood.

Mr Singh is on a three-day visit to Sri Lanka.

**<><>RISHU/BHANU/2026**

**SANJIO EP-I 09-09-2026**

**SHIVRAJ- SEED ACT CONSULTATION**

The Government is preparing to introduce a new and stringent Seed Act aimed at protecting the country's farmers from the losses caused by fake and substandard seeds. Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan will hold a high-level consultation with senior leaders of major farmer organisations from across the country in New Delhi, tomorrow, in this regard. The Ministry of Agriculture and Farmers Welfare said that the proposed legislation is part of the government's efforts to realise Prime Minister Narendra Modi's vision of a prosperous and self-reliant farming community. It added that the consultation is aimed at incorporating farmers' ground-level experiences, suggestions and concerns directly into the draft seed legislation. The Ministry further said that the proposed new Seed Act is expected to provide for stringent legal action against companies and traders involved in the sale of fake, adulterated or substandard seeds, including heavy penalties and imprisonment. The government intends to build a robust and effective regulatory framework to curb the activities of seed mafias and protect farmers from fraudulent and poor-quality seeds.

The consultation will bring farmer representatives together from Bharatiya Kisan Sangh, various factions of the Bharatiya Kisan Union (BKU), All India Kisan Coordination Committee (AIKCC), Kisan Mahapanchayat, Bharatiya Krishak Samaj, Gaon Kisan Unnayan and the Society for Independent Farmers Association (SIFA). Ground-level farmer representatives from several states will also put forward their views before the Union Agriculture Minister.

**<><>ARZOO/BHANU/2030**

**SANJIO EP-I 09-09-2026**
**IMD- EVE**

India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Odisha tomorrow. The Weather Agency has forecast heavy rainfall over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, Gangetic West Bengal, Bihar, Jharkhand, Chhattisgarh, Kerala, Mahe, and Uttarakhand for next two to three days. Meanwhile, Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Telangana, Sub Himalayan West Bengal and Sikkim are likely to experience thunderstorms accompanied with lightning and gusty winds till Sunday. Similar conditions are likely to prevail over Andaman and Nicobar Islands, Arunachal Pradesh, East Uttar Pradesh and Madhya Pradesh. The Met Department has predicted hot and humid weather over Coastal Andhra Pradesh tomorrow.

**<><>ARZOO/BHANU/2018**